క్లుప్తంగా

రోడ్డు పనులు ప్రారంభం



భూమి పూజ చేస్తున్న దేవదాస్‌రెడ్డి

కంచిలి: రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి అన్నారు. జె.నారాయణపురం గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ. 5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, స్థానిక సర్పంచ్ యారడి ఆనందరావు, ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి ధర్మారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు జి.రామదాసు పాల్గొన్నారు.

మందసలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

మందస: గాయత్రి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొర్ల కన్నారావు ఆధ్వర్యంలో మందసలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. డాక్టర్ ఎల్వీ ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ(విశాఖపట్నం)కు చెందిన వైద్య నిపుణులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. 35 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. డాక్టర్ సోమేశ్వరావు, ట్రస్టు ప్రతినిధులు మార్పు వెంకటేశం, కొంచాడ సురేష్‌కుమార్, రామానందస్వామి, ఉగ్రిపల్లి మోహనరావు పాల్గొన్నారు.

జ్వరాల పట్ల నిర్లక్ష్యం తగదు



మాట్లాడుతున్న శశిధర్

కవిటి: ప్రస్తుతం వస్తున్న సీజనల్ జ్వరాల పట్ల నిర్లక్ష్యం తగదని రాజపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.శశిధర్ అన్నారు. రాజపురం పీహెచ్‌సీ పరిధి వడ్డిజల్లుపుట్టుగలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా 52 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించారు. సర్పంచ్ బెందాళం కిరణకుమారి, జయప్రకాష్ పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయం



శంకుస్థాపన చేస్తున్న వసంతరెడ్డి

సంతబొమ్మాళి: గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంత రెడ్డి అన్నారు. హెచ్‌ఎన్‌పేట పంచాయతీ పెద్దకేశనాయుడుపేటలో రూ. 5 లక్షల జిల్లా పరిషత్ నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. స్థానిక సర్పంచ్ పాల మహాలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పి.మహేష్, ఎం.అప్పారావు, ఎస్.భీమారావు ఉన్నారు.

కొత్త పింఛన్ల అందజేత



నందిగాం: పింఛన్లు అందజేస్తున్న వాణి, తిలక్

నందిగాం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా పింఛన్లు మంజూరు చూస్తున్నామని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మంగళవారం ఎంపీడీవో శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అధ్యక్షతన మండలంలో నూతనంగా మంజూరైన 220 మంది లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు లబ్ధిదారులకు కొత్త పింఛన్లను అందజేశారు. నాయకులు ఇరోతు హేమంత్, బత్సల జోగారావు ఉన్నారు.

ఇచ్ఛాపురం: పురపాలక సంఘం పరిధిలోని 1, 2,3 వార్డులలో పలువురికి మంజూరైన పింఛన్లను కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, చాట్ల పుష్ప పంపిణీ చేశారు.

8న దానగొరలో ఉచిత వైద్య శిబిరం

కాశీబుగ్గ: దానగొర గిరిజన గ్రామంలో ఈ నెల ఎనిమిదో తేదీన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు రెంటికోట ఆరోగ్యమిత్ర కవిటి జగన్నాథ ప్రసాదరావు తెలిపారు. కిమ్స్ నుంచి యూరాలజీ వైద్య నిపుణులు హాజరవుతారన్నారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులు

ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులని వక్తలు కొనియాడారు. భారతదేశ మొట్ట మొదటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా మంగళవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో రాధాకష్ణన్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భావితరాల భవిష్యత్‌ను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను దుశ్శాలువలతో సత్కరించి గౌరవించారు.



కంచిలి: మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఎంఈవోను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



మందస: ఎంఆర్‌సీ వద్ద సర్వేపల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధికారులు



నందిగాం: జెడ్పీ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సత్కారం పొందిన ఉపాధ్యాయులు



ఇచ్ఛాపురం: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



సోంపేట: మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిని సన్మానిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద



ఇచ్ఛాపురం రూరల్: ధర్మపురం ఉన్నత పాఠశాలలో రాధాకృష్ణన్ విగ్రహానికి హెచ్‌ఎం విశ్వనాథం నివాళులు



సంతబొమ్మాళి: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు



ఇచ్ఛాపురం రూరల్: మండల ఉత్తమ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



పలాస: బ్రాహ్మణతర్ల పాఠశాలలో రాధాకృష్ణన్ విగ్రహానికి ఉధ్యాయుల నివాళులు



కోటబొమ్మాళి: ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్



కవిటి: బల్లిపుట్టుగ ప్రాథమికోన్నతపాఠశాల సిబ్బందిని సన్మానించిన బాలబాలికలు



టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకులకు అవార్డులు అందజేస్తున్న చైర్మన్ సోమేశ్వరరావు



పలాస: చినబడాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పూలమొక్కలతో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న గ్రీన్ ఆర్మీ ప్రతినిధులు



కంచిలి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ రజని తదితరులు



కంచిలి: సువాగడ గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం దుర్గాప్రసాద్ పాడిని సన్మానిస్తున్న ఐటీడీఏ పీవో కల్పనాకుమారి



వజ్రపుకొత్తూరు: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మహదేవిపురం గ్రామస్తులు



వజ్రపుకొత్తూరు రూరల్: ఉత్తమ ఉపాధ్యాయుడు రామచంద్రుడుని సన్మానిస్తున్న ఎంఈవోలు తులసీరావు, వెంకటరావు

తొమ్మిది పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుమబాల



మాట్లాడుతున్న సుమబాల

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని తొమ్మిది పోలింగ్ కేంద్రాల లొకేషన్‌లను మార్పు చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.సుమబాల చెప్పారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలు, రాజకీయ ప్రతినిధులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలో ఓటర్ల సర్వే పారదర్శకంగా జరిగిందని, రాజకీయ నాయకుల సమక్షంలో చేర్పులు, మార్పులు చేపట్టామన్నార. ఇచ్ఛాపురం మున్సిపాలిటీకి సంబంధించి ఒరియా బ్రాహ్మణ స్కూల్లో ఉండే ఆరు పోలింగ్ స్టేషన్‌లో రెండింటిని గవర్నమెంట్ స్కూల్‌కు, బెల్లుపడలో ప్రస్తుత సచివాలయంలోని 52వ పోలింగ్ కేంద్రాన్ని ఎదురుగా ఉన్న పాఠశాలకు, ఈదుపురంలోని ఆరు పోలింగ్ స్టేషన్‌లో రెండింటిని కంద్రవీధి పాఠశాలకు మార్పు చేసినట్టు వివరించారు. అలాగే కంచిలి మండలం తిమ్మలంజి స్కూల్ ఎత్తివేయడంతో అక్కడ ఉండే పోలింగ్ స్టేషన్‌ను సవరగోవిందపురం స్కూల్‌కు, కవిటి మండలం రాజపురంలో ఓటు వేసే కమలాయిపుట్టుగ ఓటర్లకు అనుగుణంగా అదే గ్రామంలోని పాఠశాలలో పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కవిటి మండల కేంద్రంలోని 96వ పోలింగ్ స్టేషన్‌ను ఎదురుగా ఉన్న స్కూల్‌కు, సోంపేట మండలం జీపీ కొత్తూరు కాలనీ స్కూల్ మూత బడటంతో అక్కడ ఉండే కేంద్రాన్ని జీపీ కొత్తూరు స్కూల్ వద్దకు మార్పు చేసినట్టు పేర్కొన్నారు. సమావేశంలో తహసీల్దార్ సదాశివుని గురుప్రసాద్, నియోజకవర్గ ఎన్నికల డీటీ బి.శ్రీహరి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ప్రజారంజక పాలనకు పట్టం కట్టాలి

- మంత్రి సీదిరి అప్పలరాజు
- అక్కుపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు రూరల్: ఇచ్చిన మాటకు కట్టుబడి.. ఎలాంటి వివక్షతకు తావులేకుండా ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలనను దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికల్లో కూడా మరోసారి పట్టం కట్టాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రజలను కోరారు. అక్కుపల్లిలో గ్రామ కమిటీ అధ్యక్షుడు యంపల్ల యోగి, ఉప సర్పంచ్ కోడ సోమేశ్వరావు అధ్యక్షతన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రాన్ని లూటీ చేసిన చంద్రబాబు ఎన్నికలు సమీపిస్తుండటంతో మొసలి కన్నీరు కార్చుతూ ప్రజల ముందుకు వస్తున్న ఆయన్ని ఎవరూ పట్టించుకోవద్దన్నారు. ప్రజలు వివేకంతో అన్ని గమనిస్తున్నారని.. రానున్న ఎన్నికల్లో టీడీపీని భూస్థాపితం చేయడం ఖాయమన్నారు. టీడీపీ పాలనలో ఉద్దానం ప్రాంతానికి ఒక్క శాశ్వత ప్రాజెక్టు అయినా తీసుకు వచ్చారా అని ప్రశ్నించారు. 60 ఏళ్ల గౌతు కుటుంబ పాలనలో పలాసకు ఒరిగిందీ ఏమీలేదన్నారు. తాత పేరు చెప్పుకుంటున్న గౌతు శిరీష పలాస అభివృద్ధిని చూసి ఓర్వలేక సంస్కారాన్ని మరిచి 'గౌరవ రాష్ట్ర మంత్రి'ని పశువుల మంత్రి అని సంబోధిస్తూ వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. నాలుగేళ్లలో నియోజకవర్గంలో అనేక శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు వంక రాజు, మండల కోఆప్షన్ సభ్యుడు మరడ భాస్కరరావు, మండల ప్రధాన కార్యదర్శి తమ్మినాన శాంతారావు, సచివాలయ కన్వీనర్ వడ్డి కరుణాకర్, క్లస్టర్ ఇన్‌చార్జిలు జోగి అప్పారావు, ఎంపీడీవో ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో చిన్నారులు

టెక్కలి: కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక అరుణా విద్యాలయంలో ముందస్తుగా మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. చిన్నారులంతా శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టే సంబరాన్ని నిర్వహించారు.

నేడు కృష్ణాష్టమి వేడుకలు

టెక్కలి:స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.గురునాథ్ యాదవ్ తెలిపారు. మంగళవారం యాదవ సంఘం ప్రతినిధులు ఎస్.శంకర్, చిన్ని జోగరావు, బి.తవిటయ్య, ఎం.కిషోర్, బి.అప్పన్న తదితరులు సమావేశం నిర్వహించి కార్యక్రమం నిర్వాహణపై చర్చించారు.

వేడుకల్ని విజయవంతం చేయండి



కంచిలి: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కంచిలి: కంచిలిలోని రాధాకృష్ణ ఆలయంలో ఈ నెల 7వ తేదీన ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కృష్ణష్టమి వేడుకల్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఆలయం ఆవరణలో అభివృద్ధి కమిటీతో సమావేశమై చర్చించారు. నర్తు నరేంద్ర, దాసరి రాజు, బంగారు కురయ్య, బతకల మోహనరావు పాల్గొన్నారు.

డీడీగా జయరాజ్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న జయరాజ్

టెక్కలి: పశుసంవర్ధక శాఖ టెక్కలి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్‌గా వి.జయరాజ్ మంగళవారం పూర్తిస్థాయిలో భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ జేడీ ఎం.కిశోర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఆటస్థలం అభివృద్ధి

కంచిలి: మఠంసరియాపల్లి గ్రామంలో సరైన ఆటస్థలం లేక యువకులు ఇబ్బందిపడేవారు. ఈ విషయాన్ని సర్పంచ్ కొనపల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం దృష్టికి యువకులు తీసుకెళ్లారు. స్పందించిన వారు స్థానిక హైస్కూల్ వద్ద ఉన్న స్థలాన్ని కేటాయించారు. దీన్ని జేసీబీతో చదును చేసే పనులను ప్రారంభించారు. యువకులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మన్‌ను మార్చాలని వినతి

ఇచ్ఛాపురం రూరల్: తమ గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్పు చేయాలని బెన్నుగానిపేట గ్రామస్తులు కోరారు. ఈ మేరకు మంగళవారం విద్యుత్ శాఖ ఏఈ గోవిందరావుకు వినతి పత్రం అందజేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలను కలిపే కేటీ రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నందున బుధవారం ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కాశీబుగ్గ పరిధిలోని కేటీరోడ్డు, చేపలమార్కెట్, సూదికొండ, శివాజీనగర్, సాయికాలనీ, వివేకానందకాలనీ, పలాస పరిధిలో ఉదయపురం, పురుషోత్తపురం ప్రాంతాలకు సరఫరాను నిలిపి వేస్తున్నట్టు ఏఈ భూషణరావు తెలిపారు.

అప్పయ్యదొర చిరస్మరణీయులు

- మంత్రి సీదిరి అప్పలరాజు



వజ్రపుకొత్తూరు: అప్పయ్యదొర విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి అప్పలరాజు తదితరులు



నందిగాం: అప్పయ్యదొర విగ్రహానికి నివాళులర్పిస్తున్న దువ్వాడ వాణి, పేరాడ తిలక్

వజ్రపుకొత్తూరు: దివంగత ఎంపీ హనుమంతు అప్పయ్యదొర చిరస్మరణీయులని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం అప్పయ్యదొర పదో వర్ధంతి సందర్భంగా బెండిగేటు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో బొడ్డేపల్లి రాగోపాలరావు అంతటి మహా నాయకుడు అప్పయ్యదొర అని, అణగారిన ప్రజలకు ఆశాజ్యోతిగా నిలిచారన్నారు. టెక్కలి, పలాస ప్రాంతాల అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆఫ్‌షోర్ ప్రాజెక్టు కల త్వరలో సాకారమవుతోందన్నారు. మహదేవిపురంలో కూడా అప్పయ్యదొర వర్ధంతిని గ్రామస్తులు నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో అప్పయ్యదొర సోదరుడు నియోజకవర్గ సీనియర్ నేత హనుమంతు వెంకటరావు దొర, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాది వడిశ బాలక్రిష్ణ, హనుమంతు రామ్మోహన్‌దొర, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, ఉంగ సాయిక్రిష్ణ, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, అనంతగిరి సర్పంచ్ కాటకాన మల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు ఉరిటి కామేశ్వరరావు, చింతాడ మాధవరావు, మరడ భాస్కరరావు, కె.గిరిబాబు పాల్గొన్నారు.

మచ్చలేని నాయకుడు అప్పయ్యదొర

నందిగాం: తన రాజకీయ జీవితంలో హనుమంతు అప్పయ్యదొర మచ్చలేని నాయకుడని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకరవ్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్‌లు అన్నారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో అప్పయ్యదొర వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. దొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కురమాన బాలక్రిష్ణారావు, కింతల ధర్మారావు, యర్ర చక్రవర్తి, జడ్యాడ జయరాం, బాలక మధు, రేగల లక్ష్మీకాంతం, చిన్ని జోగారావు, తమిరె ఫాల్గుణరావు పాల్గొన్నారు.

ప్రతి గడపలో సంక్షేమం వెలుగులు

- టెక్కలి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి
- ఎలమంచిలిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



వెంకన్నపేటలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి గడపలో సంక్షేమ వెలుగులు కనిపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. వెంకన్నపేట, ఎలమంచిలి గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి.. బ్రోచర్లను అందజేశారు. మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాదాన మురళి, రైతు సమాఖ్య సభ్యుడు కవిటి రామరాజు, సర్పంచ్‌లు కవిటి అమ్ములమ్మ, నూక సత్యరాజ్, గురువెల్లి కేశవరావు, సుకరి జనార్దన పాల్గొన్నారు.

సంక్షేమాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న దువ్వాడ వాణి

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి కోరారు. నందిగాం మండలం కాపుతెంబూరు, సుభద్రాపురం, పెద్దలవునిపల్లి, నరేంద్రపురం, కొత్తగ్రహారం, బడగాం తదితర పంచాయతీల పరిధిలోని గ్రామ సచివాలయ సిబ్బంది, నాయకులతో మంగళవారం టెక్కలిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో అందజేసిన సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎక్కడైనా సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలకు దూరమైన వారిని గుర్తించి తక్షణమే వారికి లబ్ధి చేకూర్చాలన్నారు. వైస్ ఎంపీపీ ఎస్.వసంత్, సర్పంచ్‌లు పి.మోహన్‌రావు, ఎ.శ్రీనివాసరావు, కె.శాంతారావు, నాయకులు కె.ఎర్రన్న, పి.చిరంజీవులు, ఎ.జనార్దనరావు, పి.తులసయ్య, అచ్చెయ్య, కె.శ్రీధర్, శ్రీరాములు, బాలరాజు పాల్గొన్నారు.